# 29 నుంచి ఏపీపీఎస్సీ రాత పరీక్షలు

## పలు పోస్టులకు ఇంటర్వ్యూలు కూడా...

హైదరాబాద్, న్యూస్‌లైన్: వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పలు పోస్టుల భర్తీకి ఈనెల 29వ తేదీ నుంచి రాత పరీక్షలు నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ వెల్లడించింది. ఈ వివరాలను ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏఈఈ) పోస్టులకు ఈనెల 29, 30 తేదీల్లో రాత పరీక్ష జరుగుతుంది. 1,100 జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీకి డిసెంబరు 3వ తేదీన, టెక్నికల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి 4న రాత పరీక్షలు నిర్వహించనుంది. వచ్చే నెల 12న అసిస్టెంట్ హైడ్రాలజిస్ట్ పోస్టులకు, 17న రాయల్టీ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు, 18న అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ పోస్టులకు, ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగంలో అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టుల భర్తీకి రాత పరీక్షలు నిర్వహించనుంది. 1,017 డిగ్రీ లెక్చరర్స్ పోస్టుల భర్తీకి ఈనెల 15 నుంచి వచ్చే నెల 9వ తేదీ వరకు ఇంటర్వ్యూలను నిర్వహించనుంది. 210 గ్రూపు-1 పోస్టులకు జనవరి 4వతేదీ నుంచి ఫిబ్రవరి 21వతేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహించనుంది. డివిజనల్ అక్కౌంట్స్ ఆఫీసర్ (డీఏఓ) మొదటి నోటిఫికేషన్ పోస్టుల భర్తీకి వచ్చే నెల 12 నుంచి 14వతేదీ వరకు... డీఏఓ రెండో నోటిఫికేషన్ వారికి జనవరి 2న ఇంటర్వ్యూలు నిర్వహించనుంది. డిసెంబర్ 15, 16వ తేదీల్లో అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు... 19వ తేదీన అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్, 20వ డిప్యూటీ ఇన్స్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది.

**వచ్చే నెల 17 నుంచి డిపార్ట్‌మెంటల్ పరీక్షలు...**

ఈ ఏడాది మే నెల, నవంబరు నెలలకు సంబంధించిన శాఖాపరమైన పరీక్షలను వచ్చే నెల 17వతేదీ నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ ఒక ప్రకటనలో తెలిపింది. రంగారెడ్డి మినహా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగుతాయి. ఈనెల 12వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్షల పూర్తి వివరాలు, టైంటేబుల్‌ను వెబ్‌సైట్‌లో (www.apspsc.gov.in) చూడవచ్చు.